# విశాలాంధ్ర గుంటూరు జిల్లా

## తప్పుడు ఫారం 7ను పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-చేబ్రోలు:** తప్పుడు ఫారం7ను పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఫిర్యాదు చేశామని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య పేర్కొన్నారు. చేబ్రోలులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ నాయకులు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నాయకుల, సానుభూతి పరుల ఓట్లను అక్రమంగా తొలగించుటకు ఫారం 7ను పెడుతున్నరని మండిపడ్డారు. నియోజకవర్గంలోని మన్నవ గ్రామానికి చెందిన నాయకుల ఓట్లను తొలగించుటకు 129 ఫారం 7లను పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు ఈ పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేసి ఫారం 7 ధరఖాస్తు చేస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని అంకినీడు చౌదరి, అన్నవరపు కృష్ణచైతన్య,గోకుల్‌కృష్ణ, మౌలాలి, సుభాని, చాన్‌భాష, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ఆందోళన

**విశాలాంధ్ర-తాడికొండ :** తహశీల్ధార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సోమవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అంగన్‌వాడీలకు నెలకు రూ.26 వేలు చెల్లించాలని కోరారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్న నేపథ్యంలో జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ మోసం చేస్తుందని మండిపడ్డారు. పోలీస్ స్టేషన్ నుంచి తహశీల్ధార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె.జగన్, అంగన్‌వాడీ వర్కర్ యూనియన్ నాయకులు పుల్లగూర దీప్తి, కొప్పుల దివ్యవాణి, కొప్పుల రాజు పాల్గొన్నారు.

## 20న పొన్నూరులో జగనన్నకు చెబుదాం

**విశాలాంధ్ర-పొన్నూరు :** ఈ నెల 20వ తేదీన పొన్నూరు పట్టణంలోని వీఎస్ఆర్ కళ్యాణ మండపంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్ సోమవారం మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజలు తమ సమస్యలను జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీలు ఇచ్చి సత్వర పరిష్కారం పొందాలని తెలిపారు.

## ఈ సీజన్‌లో అతిపెద్ద సేల్‌ను ప్రకటించిన లైఫ్‌స్టైల్

**గుంటూరు:** భారతదేశపు సుప్రసిద్ధ ఫ్యాషన్ కేంద్రంగా వెలుగొందుతున్న లైఫ్‌స్టైల్, అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'సేల్'ను ప్రకటించింది. లైఫ్‌స్టైల్ వద్ద కొనుగోళ్లు జరిపిన వినియోగదారులు 50 శాతం వరకూ రాయితీ పొందడంతో పాటుగా మరెన్నో ఉత్సాహపూరితమైన డీల్స్‌ను తాజా శైలిలో అత్యున్నత ఫ్యాషన్ బ్రాండ్ల వ్యాప్తంగా పొందవచ్చు. ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్‌ల నుండి తాజా ట్రెండ్‌ల విస్తృతమైన ఎంపికతో, లైఫ్‌స్టైల్ యొక్క సేల్ ఫ్యాషన్ ప్రియులకు వారి వార్డ్‌రోబ్‌లను సమున్నతం చేయడానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.

## ఏడో రోజుకు అంగన్‌వాడీల దీక్ష

**విశాలాంధ్ర-పొన్నూరు :** అంగన్‌వాడీల డిమాండ్స్‌ను నెరవేర్చాలని పొన్నూరు పట్టణంలో 7వ రోజు సోమవారం అంగన్‌వాడీలు నిరసన దీక్ష చేపట్టారు. అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పీడీ విజయలక్ష్మి, పద్మజ, సుకన్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశ పాలన వైఖరి విడనాడి తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని, వారు నిరసన దీక్షలో డిమాండ్ చేశారు. అలానే సచివాలయ ఉద్యోగులకు తమ కేంద్రాలను అప్పజెప్పటం దారుణమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా జగనన్నకు చెబుతాం అన్న కార్యక్రమంలో అంగన్‌వాడీ డిమాండ్ల గురించి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు, ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్షురాలు ఎన్‌వీ సుకన్య, కార్యదర్శి డి.పద్మజ, ప్రాజెక్ట్ లీడర్ పీడీ విజయలక్ష్మి, సెక్టార్ లీడర్లు అనురాధ, సుజాత, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచి ఇవ్వాలి

**విశాలాంధ్ర-మంగళగిరి :** పెదవడ్లపూడి గ్రామంలో సోమవారం సామాజిక పెన్షన్, వృద్ధాప్యం, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు 2750 ఏమాత్రం సరిపోవట్లేదని వీరికి రూ.6 వేలు పెంచి ఇవ్వాలని వికలాంగుల పెన్షన్ రూ.3 వేలు సరిపోవట్లేదని వీరికి రూ.7 వేల వరకు పెంచి ఇవ్వాలని పెదవడ్లపూడి సచివాలయంలో సామాజిక పెన్షన్లదారులతో కలిసి అర్జీలు సచివాలయ అడ్మిన్‌కి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, జవ్వాది సాంబశివరావు, పెన్షన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**విశాలాంధ్ర-తాడేపల్లి :** శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి సందర్భంగా సోమవారం తాడేపల్లి నులకపేట పీవీ నగర్ కొండపైన వెలసిన ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లి టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు. ముందుగా ఉదయం స్వామివారి కల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం సుమారు 2000 మందికి అన్నదానం, సాయంత్రం స్వామివారిని నెమలి వాహనంపై ఊరేగింపు నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లూరి అరుణ్ కుమార్, రమ్యకృష్ణ, ఉప్పాడ దుర్గా గణేష్, కొండపర్తి గిరిరాజు, వీరమ్మ, చనుపల్లి జయలక్ష్మి, కనుమూరి, రావమ్మా, కనుమూరి శివకృష్ణ ప్రసాద్, కుమారి, కనుమూరి దుర్గా మల్లేశ్వరరావు, గౌరీ, టీడీపీ నాయకులు చాంద్ బాషా, జి.నాగేశ్వరరావు, హరి కృష్ణా, కాట బత్తుని నిర్మల, నూర్జాహన్, ఆదిలక్ష్మి, దుబాయ్ మస్తాన్, బాజీ, బాబావలి, కొమరం బచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళకు న్యాయం జరిగే వరకూ పోరాడుతా

**విశాలాంధ్ర-తాడేపల్లి :** దళిత, వికలాంగ యువతిపై అత్యాచారం చేసిన విషయాన్ని ఎందుకు బయటకు రానివ్వడం లేదని వైసీపీ నేత బరిగల కోటేష్ ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం తాడేపల్లి బైపాస్ రోడ్‌లో శ్రీ ఫార్చిన్ గ్రాండ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుడైన ఎమ్మెల్యే రక్షణనిధి దళితులకు అన్యాయం జరిగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వికలాంగ దళిత యువతని ఆరునెల గర్భవతిని చేసి రహస్యంగా ఎందుకు గర్భాన్ని తొలగించారని ఆ కేసులో పోలీసులు, స్థానిక ఎమ్మెల్యే ఎందుకు టీడీపీకి మద్దతుగా ఉన్నారని రక్షణ నిధికి సీటు రాదనే టీడీపీకి మద్దతుగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఆ యువతికి నేను అండగా ఉంటానని అన్నారు. ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని పేర్కొన్నారు. తిరువూరులో వైసీపీ తరఫున బరిలో నిలబడతానని ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆ దళిత మహిళకు న్యాయం చేస్తానని అన్నారు.

## భావితరాలకు ఇంధన వనరులు అందించాలి : కలెక్టర్

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** విద్యుత్‌శక్తి ఆదాను ప్రతి ఒక్కరూ పాటించి భావితారాలకు ఇంధన వనరు లను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు డిసెంబర్ 14వ తేదీ నుండి 20వ తేది వరకు జిల్లావ్యాప్తంగా విద్యుత్ సంస్థ అధికారులు అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా గుంటూరు పట్టణంలో విద్యుచ్ఛక్తి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీని ప్రారంభించారన్నారు. దేశంలో ఇంధన వనరులు పరిమితంగా ఉన్నాయని, అయితే జనాభా పెరుగుదల వల్ల విద్యుచ్ఛక్తి అవసరాలు పెరుగుతున్నాయన్నారు. ఉన్న వనరులను జాగ్రత్తగా వాడుకొని భావితరాలకు అందించాల్సి వుందన్నారు. తక్కువ విద్యుచ్ఛక్తితో నడిచే అత్యాధునిక ఫ్రిడ్జ్, టీవీ, ఏసీలు ప్రజలు వాడే విధంగా అవగాహన కలిగించాలన్నారు. సాధారణ బల్బుల స్థానంలో ఎల్‌ఈడి బల్బులు వాడకం వల్ల 30 శాతం విద్యుచ్ఛక్తి ఆదా అవుతున్నదన్నారు. అవసరం అయిన సందర్భంలో తప్ప మిగిలిన సందర్భాలలో విద్యుత్ వినియోగం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుచ్ఛక్తి వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక విప్లవాత్మకమైన చర్యల వల్ల జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు 2022-2023 గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. విద్యుచ్ఛక్తి ఆదాలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యుచ్ఛక్తి ఆదాపై ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటూరు సర్కిల్ ట్రాన్స్కో పర్యవేక్షక ఇంజనీర్ మురళీకృష్ణ యాదవ్, సీఆర్డీఏ సర్కిల్ పర్య టవేక్షక ఇంజనీర్ విజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస బాబు, డియంఅండ్‌హెచ్‌ఓ డా.శ్రావణ బాబు, డీఈఈలు, ఏఈఈ లు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైంది...

### జిల్లా యువజన విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** నిరుద్యోగ లోకాన్ని వంచించిన వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని ఒకసారి అధికారం అప్పజెప్తేనే నిరుద్యోగ రేటులో రాష్ట్రాన్ని ప్రథమ స్థానానికి తీసుకెళ్లి పాలన పక్క పెట్టి రాజకీయ వ్యాపారం చేసుకుంటున్నారని గుంటూరు జిల్లా యువజన విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ మండిపడింది. రాష్ట్రంలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, గ్రూప్ 1, 2 అభ్యర్థుల వయోపరిమితి పెంచాలన్న డిమాండ్‌తో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వలి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్జీ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కట్టా జవహర్ నాయుడు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా జవహర్ బాబు, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కరీం మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం చేసిన నోటిఫికేషన్ల జాప్యం వలన 50,000 మందికి పైగా వయోపరిమితి కోల్పోయారన్నారు. విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యచరణ సమితి చేసిన డిమాండ్లను తక్షణమే పరిశీలించి మెగా డీఎస్సీ నిర్వహించాలి, గ్రూప్ 1 గ్రూప్ 2 అభ్యర్థులకు వయోపరిమితి 44 సంవత్సరాలకు పెంచాలి, లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన చేసి రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్తామని తెలియజేశారు. దేశంలోనే అత్యధికంగా 24 శాతం మంది పట్టభద్రుల నిరుద్యోగులు మన రాష్ట్రంలో ఉండడం, నిరుద్యోగ రేటు బీహార్‌ను కూడా వెనక్కి నెట్టడం జగన్ రెడ్డి పాలనకు నిదర్శనమని, రానున్న ఎన్నికల్లో ఆయన్ను గద్దె దించడమే లక్ష్యంగా యువతీ యువకులు పని చేస్తారని అన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో వెళ్లిన యువజన విద్యార్థి సంఘాల నాయకులను లోపలకు అనుమతించకపోవటంతో కలెక్టరేట్ గేట్ ముందు ఉద్రిక్తత నెలకొంది. దీంతో యువజన విద్యార్థి సంఘాల నాయకులు ఒక్కసారిగా కార్యాలయంలోకి దూసుకెళ్లి స్పందన హాల్లో జాయంట్ కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఏఐఎస్‌ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్ తేజ, గుత్తికొండ కిరణ్, మన్నెం శ్రీనివాస్, ఈదర త్రినాద్, శ్రీనివాస్, బన్నీ, ఎన్‌ఎస్‌యుఐ నాయకుడు తిరుమలరావు, అభ్యర్థులు, తదితరులు పాల్గున్నారు.

## శాంతి సమాధానం క్రీస్తు ప్రేమలో ఉంటుంది

**విశాలాంధ్ర, తెనాలి :** ప్రపంచ మానవాళికి శాంతి సందేశాలు అందించిన ఏసుక్రీస్తు వారి బోధనలు అనుసరించిన వారు శాంతి సమాధానాలతో జీవిస్తారని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్‌లోని మార్తా గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ యనమల ఈశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఈరే మినిస్ట్రీస్ బిషప్ కె.సుధీర్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల పాకలో జన్మించి లోకానికి దయ, ప్రేమ, దయ, ఆదరణ, కరుణ అందించిన మహోన్నతుడని అన్నారు. విద్యార్థులందరూ క్రీస్తు బోధనలు అనుసరించాలని ఆయన కోరారు. ప్రపంచ దేశాలన్నీ క్రీస్తును అనుసరించి ఆయన బోధనలు ఆచరిస్తున్నారని, ప్రతి కుటుంబంలో శాంతి సమాధానం ఆదరణ ఉండాలని అంటే ఆయనను అనుసరించాలని అన్నారు. కార్యక్రమంలో యనమల ఈశ్వర్, కె.సుధీర్‌కుమార్, ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది, అక్కిదాసు కిరణ్‌కుమార్, యాతాటి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు..

**విశాలాంధ్ర, తెనాలి :** 12వ వార్డులో కాల్వలను శుభ్రం చేయడంలేదని కాలువల్లో మురుగు పేరుకొని దుర్వాసన వాటితో దోమలు కుట్టి రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలౌతున్నారని ఇళ్ళ యజమానులు ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్‌కు తమ గోడు తెలిపారు. రోజువారిగా పారిశుద్ధ్యపనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం 12వ వార్డులో ఆమె పర్యటించారు. అక్కడి ప్రజలు తమ వార్డులో అధికారులు గాని నాయకులు గాని రావటంలేదని, అస్సలు వార్డును పట్టించుకోవడం మానేశారని తూతూ మంత్రంగా మెయిన్ రోడ్డుప్రక్క కాలువలో మురుగు లాగి వెళుతున్నారని, వార్డు లోపలికే రావడంలేదని ఛైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. సిబ్బందిపై అసహనంతో ఇక నుండి సిల్టు మురుగు పేరనీయకుండా చూడాలని ఎప్పటికప్పుడు కాలువలను శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశిస్తూ తాను కూడా నిరంతరం పర్యవేక్షిస్తుంటానని వారికి హామీ ఇచ్చారు. సిబ్బంది చేత సిల్టు, ఇతర వ్యర్థాలను దగ్గరనుండి తొలగింపచేసి మురుగునీరు సాఫీగా పారే విధంగా చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ యశోదాబాయి రాళ్ళబండి సుష్మ, దావులూరి శ్రీను, రెవెన్యూ సిబ్బంది, వైకాపా నాయకులు వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

## మొబైల్ టెక్నాలజీపై అవగాహన అవసరం

**విశాలాంధ్ర-తాడేపల్లి :** వెబ్, మొబైల్ అప్లికేషన్‌లపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ కేఎల్ టెక్నాలజీ ఇంక్యుబేటర్స్ ఫౌండేషన్ సీఈఓ అలోక్ గోవిల్ అన్నారు. సోమవారం వర్సిటీలోని లైబ్రరీ భవనంలోని సెమినార్ హాల్లో జరిగిన వెబ్, మొబైల్ అప్లికేషన్‌లపై మూడు రోజుల కార్యశాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో వెబ్ సర్వీసు, మొబైల్ అప్లికేషన్‌లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఆ రంగాల్లో నూతన ఆవిష్కరణలకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యశాలలో ఆసక్తి కలిగిన వారికి డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కాన్సెప్ట్‌లపై విలువైన అంతర్దృష్టులను అందించడంతో పాటు వెబ్, మొబైల్ అప్లికేషన్‌ల కోసం పూర్తి-స్టాక్ డెవలప్‌మెంట్‌లో ఆచరణాత్మక, ప్రయోగాత్మక శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఐసీ సీఈఓ రమణ్ కాంత్, కేఎల్ టిఫ్ మేనేజర్ మహేష్ గౌడ్, సింగిమాక్సిమ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలను నిరంతరం దోపిడి చేస్తున్న బహుళజాతి కంపెనీలు

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అష్ఫఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్లా పోరాడి అమరులయ్యారని విరసం సీనియర్ నాయకుడు సీఎస్ఆర్. ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక అంబేదర్ భవన్‌లో అష్ఫఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్లా సంస్మరణ 96వ సంస్మరణ సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అశువులు బాసిన అమరుల ఆశయ సాధనలో ప్రజలంతా ఐక్యంగా పోరాడి వారి స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. పీడీఎం నాయకులు వైవీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశాన్ని బహుళ జాతి కంపెనీలకు అప్పగిస్తూ ప్రజలను నిరంతరం దోపిడీ చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పీడీఎం జిల్లా కన్వీనర్ డి.సుధాకర్, కవి బి.విల్సన్, వీసీకే పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె.జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై నిర్లక్ష్యం తగదు: డా॥అరుణ

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** ఎంతో మంది చిన్న పిల్లలకు పౌష్టికాహారం ఇచ్చి ఆదుకుంటున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పట్ల వైసీపీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని మాజీమంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ శనక్కాయల అరుణ ఆగ్రహం వ్యక్తంచేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నా సోమవారానికి ఏడవ రోజుకు చేరుకుంది. అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చేపట్టిన ధర్నాకు ఆమె మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కారించ కుండా నిర్లక్ష్యం చేయడం వైసీపీ ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. అంగన్వా డీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల ఇన్సూరెన్స్ భీమా అమలు చేయాలని, అంగన్వాడీల వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల తాళాలను పగుల గొట్టి ఆ సెంటర్లను తెరిపించి ప్రస్తుత అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్స్‌ల స్థానంలో వేరే వారిని పెట్టి నడిపించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు.

## జగన్‌ను మరోసారి గెలిపించుకుందాం: ఫాతిమా

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు గెలిపించుకునేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని గుంటూరు తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మా నమ్మకం నువ్వే జగన్'అనే కార్యక్రమం తూర్పు నియోజకవర్గంలోని 14వ వార్డు డిఎస్ నగర్ నందు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించి..బ్రోచర్లను కూడా అందజేశారు. ప్రతి పేదవాడికి తాను ఉన్నానన్న భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ వేముల జ్యోతి, వైసీపీ నాయకులు మద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, గుదే నాగేశ్వరరావు, మురళి, గోపి నాయుడు, యదాల రామ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు చేపట్టండి

**విశాలాంధ్ర-తాడికొండ :** దోమల నివారణకు చర్యలు తీసుకొని గ్రామస్తులను కాపాడాలని గ్రామ టీడీపీ నాయకులు పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం అందజేశారు. తాడికొండ గ్రామంలో 25 వేలు పైబడి జనాభా నివసిస్తున్నారు. గ్రామంలో సరైన రహదారులు ఉండవు మురుగునీరు ఎక్కడపడితే అక్కడ రహదారులపై దర్శనమిస్తుంది. మురుగునీరు పారుదల అయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోరు ఎక్కడ నీరు అక్కడే నిలువ ఉంటుంది ఫలితం దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా మీదకు దూసుకు వస్తాయి సాయంత్రం చీకటి పడితే చాలు గ్రామంలో దోమల రొంపి రొధ అంతా ఇంతా కాదు ఇక కరెంటు పోతే వృద్ధులు చంటి పిల్లల ఆర్తనాదాలు చెప్పలేనివి ఇంత జరుగుతున్న దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. ఏదైనా ఘటన జరిగితే మినహా అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామ తెలుగుదేశం పార్టీ కోరింది. లేకుంటే తామే దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసులు రెడ్డికి తెలిపారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి తక్షణమే చర్యలు చేపడతామని గ్రామ టీడీపీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బండ్లమూడి లింగయ్య, షేక్ యాసిన్, తాడిపోయిన హరి, టి.వాసు, తోకల గోపి, షేక్ జాన్ సైదా పాల్గొన్నారు.

## సీఐగా ప్రభాకర్ బాధ్యతలు

**విశాలాంధ్ర-తాడికొండ :** సీఐగా సిహెచ్ ప్రభాకర్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ సీఐగా పనిచేసిన జి.శ్రీనివాసరావు వీఆర్‌కు వెళ్లారు. వీఆర్‌లో ఉన్న సీఐ ప్రభాకర్ తాడికొండ వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడబోమన్నారు. తాడికొండ పరిసరాలలో రాజధాని ప్రభావం ఉండటంతో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రాత్రి వేళలో గస్తీని పెంచుతామన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తమను నేరుగా కలవాలని విజ్ఞప్తి చేశారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంటుందన్నారు. స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన జి.శ్రీనివాసరావును శాలువాతో సత్కరించారు. పలువురు మండల నాయకులు సీఐ ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను రాజకీయ అడ్డాగా మార్చిన వైసీపీ ప్రభుత్వం

**విశాలాంధ్ర-ఫిరంగిపురం:** అంగన్‌వాడీ కేంద్రాలను వైకాపా ప్రభుత్వం రాజకీయ అడ్డాలుగా మార్చి వేశారని మండల టిడిపి అధ్యక్షులు మండవ నర్సింహారావు ఆరోపించారు. మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు న్యాయమైన వేతనాలు పెంచాలని కోరుతూ ప్రారంభించిన నిరవధిక సమ్మె సోమవారంతో 7వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు టిడిపి నాయకులు మద్దతు తెలియజేస్తూ వారి ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను నూతనంగా నిర్మించి లక్షల మందికి లబ్ధి చేకూర్చితే నేడు జగన్‌రెడ్డి అంగన్‌వాడీలను నయవంచన చేశారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసర ధరలతో చాలి చాలనీ జీతాలతో అంగన్‌వాడీ వర్కర్‌లు, హెల్పర్‌లు ఎలా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి తన విలాసాలకు ఖర్చు చేస్తారు కానీ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను తీర్చలేక పోవడం బాధాకరమన్నారు. పక్క రాష్ట్రం తెలంగాణా కంటే ఎక్కువ న్యాయం చేస్తానని నమ్మించి మోసం చేయడాన్ని ప్రజలు చర్చించుకుంటున్నారని గుర్తు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ డి.పద్మనాబుడుకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కటికల రాము, అప్పారావు, సంపతి నాగేశ్వరరావు, శేషు, యోహాను, ఆరె పున్నారెడ్డి, పచ్చల రత్నరాజు, కాటుమాల పాల్, మున్నంగి రాజశేఖర్‌లతో పాటు సిఐటియు నాయకులు షేక్.మస్తాన్‌వలి, చెమిటికంటి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కె.విజయ, రజిని, నందిని, సామ్రాజ్యం, లక్ష్మీ, అనురాధ, నక్షత్రం, విజయలక్ష్మీ, హెల్పర్‌లు పాల్గొన్నారు.

## మళ్లీ జగనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారు..

**విశాలాంధ్ర, తెనాలి :** పట్టణంలో ఆంధ్రకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో తెనాలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికారమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రం పరిపాలనా విభాగంలో ముందడుగు వేస్తుందని అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయములను కల్పించారని, విద్యా విషయంలో విద్యార్థులకు ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించారని తెలిపారు. పేద ప్రజలకు అన్ని వేళలా వారికి కావలసిన సదుపాయాలను సమకూర్చారని ప్రజలందరూ వైఎస్సార్ సిపినే మరల రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు పరిపాలనా విధానాన్ని గ్రహించి మరల జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా చేసే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపినాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్టియన్లను వాడుకొని వదిలేసిన జగన్

**విశాలాంధ్ర-మంగళగిరి :** క్రిస్టియన్ అని చెప్పుకుంటూ సీఎం జగన్ దళితుల పట్ల చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారని మాజీ క్రిస్టియన్ కార్పొ రేషన్ చైర్మన్ మద్దిరాల మ్యానీ విమర్శించారు. పెదవడ్లపూడి టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మాజీ క్రిస్టియన్ సెల్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల మ్యాని ఇమ్మానుయేల్, గుంటూరు క్రిస్టియన్స్ అధ్యక్షులు ఆదాం పాల్గొన్నారు. దైవ సేవకులు-క్రీస్తు పుట్టుక గురించి సందేశం ఇచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో 2 వేల మందికి భోజనం పంపిణీ చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కొవ్వొత్తులు ప్రదర్శించి సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకి దేవి, ముమ్మిడి సత్యనారాయణ, జవ్వాది కిరణ్ చంద్, ఆకుల జయసత్య, వేమూరి మైనర్ బాబు, తోట పార్థసారథి, దామర్ల రాజు, గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరణాలయం వార్షికోత్సవం

**విశాలాంధ్ర-మంగళగిరి :** చినకాకాని ఫైన్ ఆనంద శరణాలయంలో ఆదివారం రాత్రి శరణాలయం ఐదవ వార్షికోత్సవం జరిగింది. వివిధ రంగాల ప్రముఖులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ చిరుద్యోగి చిన్న కుటుంబం తల్లిదండ్రులు లేని పిల్లలను అక్కున చేర్చుకొని ఆలనాపాలనా చూసుకుంటూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడటం అభినందనీయమన్నారు. సమాజంలో కుటుంబ వ్యవస్థ బలమై పిల్లలు శరణాలయాల్లో ఆశ్రమం పొందే పరిస్థితులు రాకూడదని ఆశాభావం వ్యక్తంచేశారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సుంకర రఘుపతిరావు, నెల్లూరు జోన్ ఆర్టీసీ ఈడి ఆదాం సాహెబ్, గుంటూరు జిల్లా ఆర్టీసీ ఆర్ఎం ఎం.రవికాంత్, ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం ఎన్.శ్రీనివాసరావు, ఆర్టీసీ గుంటూరు-1 డిపో డీఎం ఎన్విఎస్ రామకృష్ణ, ఏపీఎస్పీ ఆర్ఐ ప్రవీణ్ కుమార్, హైకోర్టు జూనియర్ న్యాయవాది సుంకర చరణ్, ఫైన్ ఫౌండేషన్ చైర్మన్ డీజీ నాయక్, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## విజ్ఞాన్స్‌తో సీఎస్‌సీ అకాడమీ అవగాహన ఒప్పందం

**విశాలాంధ్ర-గుంటూరు :** విజ్ఞాన్స్ యూనివర్సిటీ భారత ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ విభాగంతో నిర్వహిస్తున్న విశాఖపట్నంలోని సీఎస్‌సీ (కామన్ సర్వీస్ సెంటర్) అకా డమీతో సోమవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎస్‌సీ అకాడమీ వర్చువల్ లెర్నింగ్ ఎగ్జిక్యూటివ్ రామ్ మోహన్‌తో వర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన 8000 విద్యార్థులతో పాటు అధ్యాపకులకు కూడా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీపైన ఉచితంగా శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సీ-డాక్, ఐఈఈఈ సంస్థల ద్వారా సర్టిఫికెట్‌లను అందిస్తామన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా పరస్పర అవగాహనతో యూనివర్సిటీలోకానీ, వర్చువల్‌గా కానీ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలియజేసారు. సీఎస్‌సీ అకాడమీ వర్చువల్ లెర్నింగ్ ఎగ్జిక్యూటివ్ రామ్‌మోహన్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఇండస్ట్రీ లేదా వృత్తితో సంబంధం లేకుండా డిజిటల్ ప్రపంచంలో వస్తున్న సాంకేతికతను స్వీకరించాలన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలను పెంచే ప్రయత్నంలో విజ్ఞాన్స్ విశ్వ విద్యాలయంతో భాగస్వామి అయినందుకు తాము సంతోషిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.


**VIGNAN PHARMACY COLLEGE**

(Accredited by NAAC A++, NBA, Approved by PCI, New Delhi, Govt of A.P. & Affiliated To JNTUK)
Recognized by UGC under Section 2(f) An ISO 9001:2015 Certified Institution
Vadlamudi – 522213, Guntur Dt. Ph : 0863 – 2347734,68,69
www.vignanpharmacycollege.in E-mail:vignanpc@gmail.com

**ADMISSION NOTIFICATION FOR SPOT & CATEGORY 'B' SEATS 2023-2024**

Applications are invited from eligible candidates into the **B.Pharmacy and Pharm.D courses for SPOT & Management category 'B'** Applications can be obtained from the office on all working days or can be downloaded from our college website and submit the filled application on or before **22-12-2023.** The Eligible candidates can attend the spot admissions for convener category on or before **22-12-2023** at our college as per AP State Govt. rules.

| Course | Category 'A' Seats | Category 'B' Seats |
|---|---|---|
| B.Pharm | 04 | 30 |
| Pharm.D | 01 | 09 |

VADLAMUDI, Dt : 18-12-2023 — Principal



**ప్రకటన**

ఇందుమూలముగా మా క్లయింటు అయిన ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ సిటీ, యమ్.జి రోడ్, రెవిన్యూ కాలనీ, 4-ఎఫ్3రు కాపురస్తుడు **చిరుమామిళ్ళ జనార్ధనరావు గారి కుమారుడు చిరుమామిళ్ళ వెంకట సాంబశివరావు గారి** సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా...

నా తండ్రిగారు తాను స్వార్జితముగా **ది.04-12-1999వ** తేదీన గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ కాపురస్తుడు **బొమ్ము పెదకోటిరెడ్డి గారి కుమారుడు సుబ్బారెడ్డి** గారి వలన క్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో **1వ పుస్తకం ద. నెం.6326/1999 రుగా** రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా ఆత్మకూరు గ్రామం తాలుకు **ఆర్.ఎస్.నెం. 393/2రు యు1.40సెంట్ల** శేరీ మెరక భూమి నా తండ్రి గారికి సంక్రమించిన ఆస్థిని వారు బ్రతికియున్న కాలంలో నా పేరున ఒక అన్ రిజిష్టర్డ్ వీలునామాను **ది.09-05-2018వ** తేదీన వ్రాయించి యిచ్చియున్నారు. ఆ తదుపరి నా తండ్రిగారు **ది.24-10-2021వ** తేదీన పరమపదించియున్నారు. నా తండ్రిగారి మరణానంతరం ఆయన వ్రాయించి యిచ్చిన వీలునామా ప్రకారం వీలునామాలోని ఆస్థి నాకు సంక్రమించి తదాది నా పూర్తి స్వాధీనములో ఉండియున్నది.

ఈ ఆస్థిపైన ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు ఉన్నయెడల పత్రికలో ప్రచురించబడిన తేదీ నుండి **7 రోజులలోపు** అభ్యంతరములు క్రింది అడ్వకేట్ గారికి తెలియపరచగలరు. ఆ తదుపరి వచ్చిన అభ్యంతరములు పరిగణనలోనికి రావు.

ప్రత్తిపాటి నవజీవన్, అడ్వకేట్,
ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి,
మంగళగిరి. సెల్ నెం.9989301351
మంగళగిరి, తేది. 18-12-2023

# విశాలాంధ్ర పల్నాడు జిల్లా

## అర్హులందరికీ కేంద్ర సంక్షేమ పథకాలు

**విశాలాంధ్ర-దుర్గి :** ప్రధాని మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులందరికీ అందజేయడంతో పాటు ఆయా పథకాలు అమల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు అన్నారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జీఎల్ఎన్ గుప్తా ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆత్మకూరు, దుర్గి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 రకాల సంక్షేమాభివృద్ధి పథకాలపై ప్రచార యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బోబ్బా నాగిరెడ్డి, రాయపాటి మాణిక్యం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మజా, బీజేపీ నాయకులు జక్కా సీతారామయ్య, గుమ్మడి నాసరయ్య, సెక్రటరీ టి.కృష్ణ, అంబారావు, ఏఈ రాణి, సుబ్రహ్మణ్యం, రాఘవ పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం

**విశాలాంధ్ర-సత్తెనపల్లి :** తొండపికి చెందిన కొండ్రు కోటేశ్వరరావు మాస్టారు సతీమణి వీరమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మాతృశ్రీ మల్లమాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. భోజనం ప్లేట్‌లను కొండ్రు హనుమంతరావు ఆర్థిక సాయంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, అన్నార్తులు, పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ ఏదో ఒక సందర్భంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ్రు మల్లేశ్వరి. సాయి మహేంద్ర, గండు శ్రీనివాసరావు, కనుమూరి రామారావు, రాంబాబు, పాతూరి స్వామి, ఆళ్ల సీతారామయ్య, గరికపాటి మురళి, పి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై దాడులు

**విశాలాంధ్ర-కారంపూడి:** పట్టణంలోని ఎరువుల దుకాణాలపై తూనికల కొలతలశాఖ సోమవారం దాడులు నిర్వహించింది. ఓ ఎరువుల దుకాణంలో ఎలక్ట్రానిక్ కాటాను తనిఖీ చేయగా స్టాంపింగ్ లేకపోవడాన్ని గుర్తించారు. సదరు దుకాణదారుడి వద్ద రూ.5 వేలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ షేక్ జానసైదా తెలిపారు. ఈ దాడితో అప్రమత్తమైన మిగతా ఎరువు దుకాణాల యజమానులు దుకాణాలు మూసివేశారు. తొలుత రేషన్ డీలర్ల వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ కాటాలకు స్టాంపింగ్ వేసినట్లు ఆయన తెలిపారు.

## రానున్నది టీడీపీ-జనసేన ప్రభుత్వమే

**విశాలాంధ్ర-గురజాల :** వచ్చే ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని స్థాపించేది టీడీపీ-జనసేన అని టీడీపీ సీనియర్ నాయకుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ చల్ల గుండ్ల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం గాజువాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పాల్గొన్న డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రతిఒక్కరి సమస్య వింటూ వారికి అండగా ఉంటామని హామీ ఇస్తూ చివరిరోజుకు చేరుకుందని తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు. అదేవిధంగా 20వ తేదీన జరిగే బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వైభవంగా గ్రామదేవతల ప్రతిష్ఠ

**విశాలాంధ్ర-పెదకూరపాడు :** మండల పరిధిలోని బుచ్చిపాలెం గ్రామంలో సోమవారం వైభవంగా పోలేరమ్మ లక్ష్మమ్మ పోతురాజు గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిపాలెం గ్రామ ప్రజలు, భక్తులు తెల్లవారుజామున పుణ్యస్నానం ఆచరించి వేదమంత్రాలు మంగళవాయిద్యాలు నడుమున వేద బ్రాహ్మణులచే ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పరుచూరి పూర్ణచంద్రరావు, పి.రామకృష్ణ, నంబూరి రఘునాథ్ బాబు, కె.సాంబశివరావు, పి.శ్రీనివాసరావు, చంద్ర, మురళి, సర్పంచ్ కె.పద్మ నరసింహ ఉమామహేశ్వరరావు, సత్యం తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామదేవతల అనుగ్రహం పొందారు.

## అపద్బాంధవుడు కొమ్మాలపాటి

**విశాలాంధ్ర-అచ్చంపేట :** అచ్చంపేట మండలం కొండూరు గ్రామపంచాయతీలోని నిండుజర్ల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన పేరుపోగు గురునాథానికి నాలుగు చక్రాల కూరగాయల బండిని పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆర్థిక సహాయ సహకారంతో మండల, గ్రామ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, ప్రధాన కార్యదర్శి పులి తిరపతి స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ ఆలా భాగేశ్వరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గాదే లక్ష్మి కోటయ్య, మాజీ ఎంపీటీసీలు నాగనబోయిన గంగ, మర్రి కాటమరాజు, మండల బీసీ నాయకులు ఎనుముల నాగరాజు, పులి వీరంరాజు, జింక నాగేశ్వరరావు, కడిమల్ల అంకమ్మరాజు, పులి నాగరాజు, పులి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రెంటచింతలలో బ్రహ్మారెడ్డి పర్యటన

**విశాలాంధ్ర-రెంటచింతల:** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. సోమవారం రెంటచింతల ఎస్సీ కాలనీలో పర్యటించారు. దేగల ఏలీషా కుటుంబంలో జరిగిన వేడుకలో పాల్గొన్నారు. చిన్నారి రెబుకను ఆశీర్వదించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలనే అంగన్వాడీ సిబ్బంది అమలు చేయాలని కోరుతున్నారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, మామిడి రవి, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు పగలగొట్టవద్దు

**విశాలాంధ్ర-తుళ్లూరు :** అంగన్‌వాడీ సార్వత్రిక సమ్మెలో భాగంగా సోమవారం అంగన్‌వాడీ సమ్మె శిబిరం నుంచి ఎండీఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తుళ్లూరు మండల పరిధిలో అంగన్‌వాడీ సెంటర్ పగలగొట్టవద్దని ప్రభుత్వం సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరుతూ ఎండీఓకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సమ్మెను ఉద్దేశించి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాజధాని కార్యదర్శి ఎం.భాగ్యరాజ్, అంగన్‌వాడీ నాయకులు అన్నామని, రజిని తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

మారుతీ వరప్రసాద్

**విశాలాంధ్ర-నరసరావుపేట :** ఎన్నికల సమయంలో అగ్రిగోల్డ్ బాధితులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ డిమాండ్ చేశారు. సోమ వారం కలెక్టర్ కార్యాలయం వద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, బాధితులు కలిసి న్యాయం చేయాలని జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. పైసా పైసా కూడా పెట్టుకుని దాచుకున్న సొమ్మును బాధితులను బోర్డు తిప్పేసి డబ్బు అన్యాయం చేసిన నేపథ్యంలో వారి బాధలు విన్న రాష్ట్ర సీపీఐ నాయకులు రాష్ట్ర పార్టీ దృష్టికి తెచ్చి గత తొమ్మిది సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పోరాడుతున్నరన్నారు. ఈ నేపథ్యంలో ఈనాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆనాటి ప్రతిపక్ష నేతగా విజయవాడలో జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల దీక్షా శిబిరం వద్దకువచ్చి తాను అధికారంలోకి వస్తే అగ్రిగోల్డ్ ఆస్తులన్నిటినీ స్వాధీనం చేసుకొని సంస్థకు డబ్బు కట్టిన బాధితుల సమస్యలన్నిటిని ఆరు మాసాలలో పూర్తిగా పరిష్కారం చేస్తానని నమ్మబలికి తర్వాత మోసం చేశారన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన పోరాటం నేపథ్యంలో ప్రభుత్వం రూ.900 కోట్లు రూ.10 వేలు కట్టిన వారికి మాత్రమే కొంతమందికి డబ్బు చెల్లించి మిగిలిన పది లక్షల మందికి డబ్బులు వారికి చెల్లించకుండా ఇబ్బందుల పాలుచేస్తున్నారన్నారు. ఈ విధంగా వారికి అన్యాయం చేయడం తగదని ఆయన అన్నారు. అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన ఆస్తులు రూ.30 వేల కోట్లు పైచిలుకు నేడు ప్రభుత్వం కళ్ల ఎదుటనే ఉన్నాయని, సంస్థ ఆస్తులను ప్రభుత్వ పరం చేసుకొని వేలం వేసి అయినా సరే వారు కట్టిన డబ్బును వారికి ఇవ్వవచ్చు అన్నారు. అగ్రిగోల్డ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంత్రు నాయక్ మధుసూదన్ రావు మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా మేము చేస్తున్న పోరాటానికి కమ్యూనిస్టులు అండగా ఉన్నారని మేము న్యాయమైన సమస్య పరిష్కారానికి పోరాడుతున్నామని, యూనియన్ గౌరవాధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాకు అండగా నిలబడి పోరాటం చేసిన ఫలితంగా కొంతమేర సాధించామని, బాధితుల సమస్యలు పరిష్కరిస్తానన్న ముఖ్యమంత్రి పట్టించుకొనకపోవటం బాధాకరమని వారు విమర్శించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల చివరి పైసా వారికి అందే వరకు వారి పోరాటంలో చివరి దాకా అండగా ఉంటామని వారి పోరాటానికి మద్దతు తెలిపారు. ముందుగా నరసరావుపేట పట్టణంలోని ఏంజెల్ టాకీస్ వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ నాయకులు హనుమంతరావు, సీతారాం, శివ కోటేశ్వరరావు, కొండ శ్రీనివాసరావు, అంజనీ దేవి, రత్నమాల, కోటేశ్వరమ్మ, ఎస్.చంద్రయ్య, సీపీఐ నాయకులు నాగభైరవ సుబ్బాయమ్మ, సిహెచ్ నిర్మల, బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, పేరూరి రామారావు, షేక్ సుభాని, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, ఎ.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని నిర్బంధాలు సృష్టించినా సమ్మె ఆగదు..

**విశాలాంధ్ర-నరసరావుపేట :** ఎన్ని నిర్బంధాలు సృష్టించి నా అంగన్‌వాడీల సమ్మె ఆగదని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. ఇదే విషయాన్ని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఎస్.ఆంజనేయులు నాయక్ సోమవారం మరోసారి స్పష్టీకరణ చేశారు. 7వ రోజు సమ్మెలో పాల్గొంటున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలతో ప్రభుత్వం చర్చలు జరిపిన విఫల మైనవి ప్రధానమైన అంశాలు చర్చకు రానివ్వకుండా ఉత్తుత్తి అంశాలపై చర్చ జరిపి సమ్మెను విరమించుకోండని చెప్పి విజ్ఞప్తి చేయటం ఈ సమస్యకు పరిష్కారం కాదని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, గ్రాడ్యుటీ రూ.5 లక్షలు ప్రధానంగా ఇవ్వాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేశారు. గతంలో ఈ సమస్య మీద మహిళలు పెద్దఎత్తున ఆందోళన చేసి గుర్రాలతో తొక్కించుకొని నాటి దెబ్బలు తిని అరెస్టులు పాలైనా తమ వేతనాల కోసం హక్కుల కోసం పోరాడిన విషయం సుపరిచితమే. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి 12వ తేదీ నుంచి జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె నేపథ్యంలో వారిని చర్చలకు పిలిచి వారి డిమాం డ్లను అంగీకరించాలని కాసా రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.హెల్డా ఫ్లోరెన్స్, శోభరాణి, విజయ్ కుమారి, విజయ లక్ష్మి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.శివకుమారి, ఎస్‌కే సిలార్, నాయకులు మెటల్దా నిర్మల, మాధవి, ఇందిరా భాగ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, కవిత, ఏఐటీయూసీ కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, జమ్ముల వెంకటే శులు, దాసరి వరహాలు, ఎస్‌కే చిన్నా సైదా పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లు పెంచి ఇవ్వాలి: మాల్యాద్రి

**విశాలాంధ్ర-గుంటూరు :** రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సామాజిక పెన్షన్లను పెంచి ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు శారదాకాలనీ ఆర్చి సెంటర్‌లోని 153వ సచివాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. కోట మాల్యాద్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జనవరి నుంచి రూ.3 వేలు పెన్షన్ ఇస్తుందని, అలాగే వృద్ధులు, ఒంటరి మహిళలు, గీత, చేనేతలకు ఇస్తున్న రూ.3 వేల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలని, వితంతు, వికలాంగులకు రూ.3 వేల నుంచి రూ.7 వేలు ఇవ్వాలని కోరారు. కుటుంబంలో అర్హులై ఉన్న వారందరికీ పెన్షన్ ఇవ్వాలని, పెన్షన్ వయసు వృద్ధులకు 55గా చేయాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ధరలు అన్ని పెంచారని, కానీ పెన్షన్‌ను పెంచడం లేదని, 2009 సంవత్సరంలో అప్పటి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.నారాయణ ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం దగ్గర రూ.2 వేలు వృద్ధులకు పెన్షన్ పెంపుదలకు భారీ దీక్షలు నిర్వహించారని గుర్తు చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో పెన్షన్లు పెంచితేనే ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని చెప్పారు. అధికార లేక ప్రతిపక్ష పార్టీలైన టెన్షన్లు పెంచితేనే అధికారంలో రావాలన్నా కూడా పెన్షన్లు పెంచాలని అన్నారు. అనంతరం శానిటరీ కార్యదర్శి పి.సురేష్, జల్లి విజయ కుమారిలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 48వ డివిజన్ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వరరావు, బడే సాహెబ్, మరియదాస్, సామ్రాజ్యం, అన్నపూర్ణ, శివపార్వతి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు సద్ది వితరణ

**విశాలాంధ్ర-వినుకొండ:** పాత శివాలయంలో గత 41 రోజులుగా నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవాని స్వాములకు సద్ది వితరణ చేస్తున్నారు. సోమవారం మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పాల్గొని స్వాములకు సద్ది ఏర్పాటు చేశారు. అనంతరం పాత శివాలయం నందు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గత కొన్ని సంవత్సరాలుగా సేవా దృక్పథంతో స్వాములకు సద్ది వితరణ అయ్యప్ప స్వామి కమిటీ వారిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాటు కౌన్సిలర్స్ పాపసాని, బ్రహ్మయ్య, రామిరెడ్డి, ఒకరి శ్రీను, చాపలమడుగు సైదా, నరాల శెట్టి శ్రీనివాసరావు, రెడ్డి వెంకటరత్నం, గాలి నాగేశ్వరరావు, ముత్తినేని గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవం

**విశాలాంధ్ర-వినుకొండ:** పాత మార్కెట్ వద్ద ఉన్న శ్రీ పుట్టబత్తుని ఆంజనేయస్వామి ఆలయ రెండవ వార్షికోత్సవం కనులు పండవగా జరిగింది. భక్తుల పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ఆవరణలో హోమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ సనిశెట్టి అప్పారావు, రెడ్డి వెంకటరత్నం, ముత్తినేని గిరిబాబు ,పిచికల పాలెం. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థులకు ఘనసత్కారం

**విశాలాంధ్ర-వినుకొండ:** శ్రీ సత్య సాయి సేవా సమితి వారు జూనియర్స్ కాలేజీ విద్యార్థులకు జిల్లాస్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో వ్యాసరచన పోటీలు సెప్టెంబర్‌లో నిర్వహించారు. పల్నాడు జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో కృష్ణ వేణి జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థినిలు జిల్లాస్థాయిలో ప్రథమ మరియు తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. జిల్లాస్థాయి ప్రథమ స్థానము పి తిరుమల వెంకటలక్ష్మి( సీనియర్ ఇంటర్ ఎంపీసీ), జిల్లా స్థాయిలో తృతీయ స్థానం ఏ. నాగ వెంకట ప్రజ్ఞ( జూనియర్ ఇంటర్ ఎంపీసీ) సాధించారని కళాశాల డైరెక్టర్లు బొడ్డపాటి లింగారావు, బొడ్డపాటి మల్లికార్జునరావు కే సాయికుమార్ తెలిపారు. అభినందన సభలో గెలుపొందిన విజేతలకు ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపల్ ఎంవి ఆంజనేయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల్లో పారిశ్రామిక ప్రగతి : అంబటి

**విశాలాంధ్ర-సత్తెనపల్లి:** సబ్ స్టేషన్ నిర్మాణంతో కొమెరపూడి గ్రామానికి త్రీఫేస్‌తో కూడిన నిరంతర, నాణ్యమైన విద్యుత్ సదుపాయం మెరుగుపడుతుందని తద్వారా పారిశ్రామిక ప్రగతి మెరుగుపడేందుకు దోహదపడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం గ్రామములో రూ.మూడు కోట్ల నిధులతో నిర్మించిన సబ్ స్టేషన్ నిర్మాణాన్ని ఆయన ఏపీ సిపిడి సిఎల్ సిఎండి పద్మ జనార్దన్ రెడ్డి , ఎస్‌సీ మురళీకృష్ణ యాదవ్ స్థానిక ప్రజాప్రతిథులు నాయకులతో కలిసి ప్రారంభించారు . బిపిసిఎల్ యాజమాన్యం అందించిన సిఎస్ఆర్ నిధులు రూ.45 లక్షలతో ఎస్సీ కాలనీలో సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పారదర్శక సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు కూడా ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలం పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, ఎంపీపీ షేక్ జై బూన్ బి, జెడ్పిటిసి సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, పలువురు నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పిఆర్, విద్యుత్ శాఖ ఇంజనీర్లు, సిబ్బంది, తదితరులున్నారు.

## మిరప పంటపై వైసీపీ దాడి దుర్మార్గం: జీవీ

**విశాలాంధ్ర-వినుకొండ:** మండలంలోని నడిగడ్డ గ్రామంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు బోడెపూడి వీరాంజనేయులు మిరప పంటను వైసీపీ దుండగులు నరికివేసి నష్టపరచడం అత్యంత దుర్మార్గమని, వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. టీడీపీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టి రాజకీయ కక్షలతో కవింపు చర్యలకు పాల్పడి అలజడులు సృష్టిస్తున్నారన్నారు. నడిగడ్డ గ్రామంలో ఉత్సవ విగ్రహ ఊరేగింపులో వైసిపి కవింపు చర్యలకు పాల్పడి ప్రశ్నించిన బోడేపూడి వీరాంజనేయులు, తన సోదరి వనజాక్షి కుటుంబంలో 16 మందిపై అక్రమ కేసులు పెట్టించి దుర్మార్గంగా వ్యవహరించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఎమ్మెల్యే వీరాంజనేయులు తన సోదరికి పసుపు కుంకుమ కింద ఇచ్చిన భూమిలో సాగు చేస్తున్న మిరప పంటను వైసిపి దుండగులతో దాడి చేసి పంటను ధ్వంసం చేసి వైసీపీ జెండాలు పాతించి సైకో ఇజాన్ని చాటుకున్నారన్నారు. లక్షలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించి పండించిన పంటను నరికివేసి ఆర్థికంగా టిడిపి నాయకుడు వీరాంజనేయులు కుటుంబాన్ని నష్టపరచాలనే వైసిపి ఆలోచన అత్యంత కిరాతకమన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పంటను నరికివేసి రైతును నష్టపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రశాంతంగా ఉండే పల్లెల్లో రాజకీయ కక్షతో ఇటువంటి నీచమైన సంఘటనలకు బరి తెగించి పల్లెల్లో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించే దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలుగుదనానికి పర్యాయపదం బాపు

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** తెలుగుదనానికి పర్యాయపదం ప్రముఖ చిత్రకారుడు, చలనచిత్ర దర్శకులు బాపు అని ప్రజాగాయకులు, ఇప్టా జాతీయ కార్యదర్శి గని అన్నారు. బాపు జయంతి సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో బాపు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గని మాట్లాడుతూ కార్టూనంటే బాపు అని, బొమ్మంటే బాపు అని అన్నారు. బాపు తీసని ప్రతి చిత్రం ఒక కళా ఖండమని, కళా రంగంలో బాపు చేపట్టని ప్రక్రియంటూ ఏమీ లేదన్నారు. తెలుగు అక్షరాలకు ఒక కొత్త సొగసు అని అన్నారు. సీనియర్ ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ బాపు 51 సినిమాలకు దర్శకత్వం వహించారని పేర్కొన్నారు. గాయకులు డీటీ సాయిబాబు మాట్లాడుతూ ముళ్ళపూడి వెంకట రమణ బాపుకి ప్రాణ స్నేహితుడని అన్నారు. బాపు వేసిన రాజకీయ, కుటుంబ వ్యంగ్య చిత్రాలు గిలిగింతలతో నేటికీ పాఠకుల్ని అలరిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, ఆర్ఎల్ ప్రసాద్, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

**విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్:** డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యంపై అవగాహన, కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుండి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యంపై అవగాహన, కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలక్టరేట్ వీసీ హాల్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు షేక్.మహమ్మద్ ముస్తఫా, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ 15 మంది లబ్ధిదారులకు స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటికీ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని వైద్య శాఖాధికారులను ఆదేశించారు. కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికీ పంపిణీతో పాటు ప్రతి ఇంటిలో కనీసం ఒక్కరికి ఆరోగ్యశ్రీ యాప్‌తో పాటు దిశ యాప్ డౌన్‌లోడ్ అయ్యేలా మహిళా పోలీస్, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, అశావర్కర్లు, వాలంటీర్ల ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్, లబ్ధిదారుని ఫోటో, కుటుంబ యజమాని పేరు, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో పొందుపరిచిన లబ్ధిదారుని ఆరోగ్య వివరాలు వుంటాయన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నానన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ జె. మోహన్ రావు, డియంఅండ్‌హెచ్ డా.శ్రావణ బాబు, డిఐపియం రత్నమన్మోహన్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోపరిమితి 44 ఏళ్లకు పెంచాలి

**విశాలాంధ్ర-నరసరావుపేట:** వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి రెండు లక్షల 30 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్, యూత్ కాంగ్రెస్, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా డీఆర్వోకి సోమవారం వినతిపత్రం అందజేసారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1, 2 ఉద్యోగాల సంఖ్యను పెంచి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయి, యూత్ కాంగ్రెస్ నాయకులు భవాని వెంకటేష్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే అభ్యర్థుల వయోపరిమితి మించిపోతున్నందున ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ లో వయోపరిమితుని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని కోరారు. కేవలం ఎన్నికల ప్రచారం కోసం కాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి అన్ని ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని, ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో భర్తీ చేస్తున్న అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ నియమామకాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా రోస్టర్ పద్ధతి ప్రకారం భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సుభాని, రాజశేఖరరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వెలగపూడి లక్ష్మణదత్ విగ్రహావిష్కరణ

**విశాలాంధ్ర-మాచర్ల :** స్థానిక కేసీపీ ప్లాంట్ లో ఏర్పాటు చేసిన కేసీపీ సంస్థల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ వెలగపూడి లక్ష్మణదత్ విగ్రహాన్ని ఆ సంస్థ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ వెలగపూడి ఇందిరాదత్ సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కవిత దత్, డైరెక్టర్ చిట్లూరి రవికుమార్ హాజరై డీఎల్ దత్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా దత్ మాట్లాడుతూ స్వర్గీయ లక్ష్మణ్ దత్ ప్రజలకు మన్నికైన ప్రోడక్ట్‌ను అందించటంతో పాటు ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి కృషి చేశారన్నారు. ఉద్యోగులు, కార్మికులు సమిష్టి కృషితో కేసీపీ సంస్థ మన్నిక నాణ్యతలో అగ్రస్థానంలో నిలవడం సంతోషకరమన్నారు. ఉద్యోగులు, కార్మికులకు నివేశ స్థలాలు ఇవ్వాలని డాక్టర్ లక్ష్మణ దత్తు ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. ఆయన జ్ఞాపకార్థంగా సంస్థలో 20 సంవత్సరముల నుంచి పనిచేస్తున్న 70 మంది ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ.15 లక్షల విలువైన ఇంటి స్థలాన్ని తన చేతుల మీదుగా అందజేస్తున్నందుకు గర్వపడుతున్నారన్నారు. సంస్థ మరింత అభివృద్ధి చెందేందుకు కార్మికులు, ఉద్యోగులు సమిష్టి కృషితో పని చేయాలని ఆమె కోరారు. ప్లాంట్ సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకట రమణ మాట్లాడుతూ మహనీయులు లక్ష్మణ్ దత్తు ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి కార్మికుడు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఉద్యోగులకు సంస్థ ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేయించిన 70 పట్టాలను ఇందిరా దత్ అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, యూనియన్ నాయకులు, సమస్థితి కోఆర్డినేటర్, మహిళా మండలి సభ్యులు, ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్మన్‌ను కలిసిన కౌన్సిలర్

**విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్:** సత్తెనపల్లి మున్సిపాల్టీ 11వ వార్డ్ పరిధిలోని జిల్లా పరిషత్‌కు కొంత స్థలం ఉన్నదని, అది అన్యాక్రాంతం కాకుండా చూడాలని, అందులో వాణిజ్య సముదాయంకు ఉపయోగపడేలా గదులు నిర్మించి, ప్రారంభంకు నోచుకోని గెస్ట్ హౌస్ భవనంను ఉపయోగించేలా చూడాలని పట్టణ 11వ వార్డ్ వైసీపీ కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్ కుమార్ సోమవారం నాడు గుంటూరు జిల్లా చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనాను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందించారు. కౌన్సిలర్ సతీష్ జిల్లా పరిషత్ చైర్మన్ తనతో జెడ్పీ స్థలంను త్వరలో వాడుకలోకి తెస్తామని, పెండింగ్ పనుల నిమిత్తం కొంత నిధులు మంజూరు చేశామని, విలువైన ఆ స్థలంలో ఇది ప్రభుత్వ స్థలమని, ఆ స్థలంను అన్యాక్రాంతం కాకుండా తక్షణమే అక్కడ ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయిస్తామని త్వరలోనే సందరిస్తానని హామీ ఇచ్చారని సతీష్ కుమార్ తెలిపారు.

## ఎంఎస్ఎఫ్ జిల్లా కోశాధికారిగా జాన్‌బాబు మాదిగ

**విశాలాంధ్ర-పెదకూరపాడు:** మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోశాధికారిగా కంచర్ల జాన్ బాబు మాదిగ నియమించి నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ తెలిపారు. నరసరావుపేట ఎన్జీవో హోంలో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ సంఘాల సమావేశం జరిగింది. సమావేశంలో జానుబాబును జిల్లా కోశాధికారిగా నియమించారు. ఈ కార్యక్రమంలో మాతంగి సత్యానందం జీవన్ మాదిగ, కనుమూరు కోటేశ్వరరావు మాదిగ పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం అందించాలి

**విశాలాంధ్ర-పెదకూరపాడు:** తెలుగు నాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్, ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో సత్తనపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేస్తున్న అంగన్వాడీలకు సోమవారం తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి వెంటనే అంగన్వాడీలకు ఉన్నటువంటి సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సత్తనపల్లి రెవిన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గంగినేని లీలావతి, నాగజ్యోతి, రేవతి, రాధా, ఉమా, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందిని అడ్డుకున్న పార్టీల నేతలు

**విశాలాంధ్ర-తాడేపల్లి :** కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమేడ, మెల్లంపూడి, చిర్రావూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం తాళం పగలకొట్టటానికి సచివాలయ సిబ్బందితో వచ్చిన వీఆర్వో, మహిళా కానిస్టేబుల్‌ను టీడీపీ, జనసేన, నాయకులు అడ్డుకున్నారు.

**ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది**

గురజాల పట్టణానికి చెందిన ముప్పిరి రేష్మకి సంబంధించిన ఒరిజినల్ పాస్ పోర్ట్ (P-4485158) జిరాక్స్ నిమిత్తం ఇంటి దగ్గర నుండి జిరాక్స్ షాప్ వద్దకు వెళ్లే క్రమంలో మార్గమధ్యంలో ఎక్కడో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల 8520905994కి ఫోన్ చేయగలరు.

## నేడు వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**విశాలాంధ్ర-అద్దంకి :** నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం, సెమి క్రిస్మస్ వేడుకలు మంగళవారం సింగరకొండ రోడ్డులోని కూకట్ల కన్వెన్షన్ హాలులో జరుపుతున్నట్లు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, మంత్రి మేరుగ నాగార్జున, బాపట్ల ఎంపి నందిగం సురేష్, బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, చీరాల శాసన సభ్యులు కరణం బలరాం, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ఏఎంసి మాజీ చైర్మన్ వైవి భద్రారెడ్డి, నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మారం వెంకారెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు హనిమిరెడ్డి తెలిపారు. సమావేశానికి జడ్పీటీసీలు, ఎంపిపిలు, మున్సిపల్ పాలకమండలి సభ్యులు,పట్టణ వైసీపీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని అద్దంకి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి కోరారు.

## జాతీయ టార్గెట్ బాల్ జట్టుకు రాజు ఎంపిక

**విశాలాంధ్ర - చీరాల :** ఇటీవల అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటి జాతీయ టార్గెట్ బాల్ పోటీలకు ఎస్ఎంఎల్‌జె కళాశాల విద్యార్థి ఎంపికయ్యాడు. వివరాలలోకి వెళితే చీరాల సెయింట్ మార్క్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆర్జిల్లి రాజు అనంతపురం లో జరిగిన రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరచి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు.ఆర్జిల్లి రాజు జాతీయ జట్టుకు ఎంపికైన సందర్భంగా కళాశాల సిబ్బంది తదితరులు అభినందించారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**విశాలాంధ్ర - చీరాల రూరల్ :** ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్, రోటరీ సామాజిక భవనంలో 2024 సంవత్సరమునకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దేగల తిరుపతిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోలుదాసు రామకృష్ణ, కార్యదర్శులుగా చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, ఉపాధ్యక్షులుగా గుర్రం బదరినాథ్, కె వి సుబ్బారావు, సంయుక్త కార్యదర్శులుగా చింతా రమేష్, వి పూర్ణచంద్రరావు, కోశాధికారిగా గొడవర్తి సుధాకరరావు, కార్యవర్గ సభ్యులుగా 16 మందిని ఎన్నుకున్నారు. 2024 జనవరి 3వ తేది ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సభ్యులు తెలిపారు.

## అల్పాహార పంపిణీలో అమర్‌నాథ్

**విశాలాంధ్ర - చీరాల రూరల్ :** కాపు సేవా ట్రస్ట్ చీరాల విభాగం తరపున భవన నిర్మాణ అసంఘటిత కార్మిక శ్రేణులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని మండలం లోని ఈపురుపాలెం మార్కెట్ సెంటర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయ కులు రావూరి బాలాజీ, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ యువ నాయకులు ఎం గౌరీ అమర్‌నాథ్ అల్పాహార పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంజి పురుషోత్తం, అవ్వారు సాంబయ్య, తేలప్రోలు నాగేశ్వరరావు, విష్ణుమొలకల మధుబాబు, అడ్డగడ రామయ్య, కౌతరపు జనార్దనరావు, జనసేన నాయకులు కిరణ్ తేజ, పసుపులేటి సాయి, బుద్ధి శ్రీహర్ష ,బూడిద వరం, భాష, ఆలా శ్రీధర్, వెంగళపల్లి భాగ్యలక్ష్మి, చక్రవర్తి, పింజల సంతోష్, ఆర్కే నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలనలో కరణం

**విశాలాంధ్ర - చీరాల రూరల్ :** మునిసిపాలిటీ పరిధి 31వ వార్డులో చిన్నపిల్లల పార్క్ అభివృద్ధి పనులను శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సూచనలు అందించారు. మండలం లోని ఈపురుపాలెం బ్రిడ్జి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, సల్లూరి అనిల్, కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, జంగా ప్రేమ్‌కుమార్, బొల్లాపల్లి అనిల్, బిట్రా శ్రీనివాస రావు, బండారు శివ పార్వతి, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీ నిరసనలు

**విశాలాంధ్ర - చీరాల రూరల్ :** అంగన్వాడీలు తమ డిమాండ్ల సాధనకై చేస్తున్న నిరసనలు కొనసాగుతున్నాయి. స్థానిక ఆర్ డీ ఓ కార్యాలయం ఎదురుగా బైఠాయించి, నినాదాలు చేస్తూ నిరసన నిర్వహించారు. వీరికి సి ఐ టీ యు మద్దతు తెలిపింది. నాయకులు నలతోటి బాబూరావు మాట్లాడుతూ న్యాయపరమైన అంగన్వాడీల డిమాండ్లపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదన్నారు. బెదిరింపులకు పాల్పడడం, అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగుల గొట్టడం తదితర చర్యలను మానుకోవాలన్నారు.

### గంతలు కట్టుకొని నిరసన

**విశాలాంధ్ర-గన్నవరం :** గన్నవారం సెక్టార్ అంగన్వాడీ వర్కర్స్ నిరసన సమ్మె 7 వ రోజున సోమ వారం కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ జిల్లా కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెల కోసం గత ఏడూ రోజులు గా చేస్తున్న పోరాటం ప్రభుత్వం చదలేకపోతుందని గుడ్డు ప్రభుత్వానికి గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్నామని అన్నారు. జిల్లా సిఐటీయు కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరవు, కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# ఉరి తాళ్లతో అంగన్వాడీల నిరసన

**విశాలాంధ్ర - రేపల్లె :** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న దీక్షలు సోమవారం ఏడవ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో అంగన్వాడీలు ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరి నశించాలంటూ ఉరి తాళ్లతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలను అధికారులతో బెదిరింపులకు పాల్పడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అధికార అహంకారాన్ని అంగన్వాడీలు ఆదిపరాశక్తులై అంతమొందించాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం చర్చలు జరపకుండా సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పన్నుతున్న కుట్రలను అంగన్వాడీలు తిప్పికొట్టాలని బాలాజీ కోరారు. అంగన్వాడీ కేంద్రాలను స్వాదీన పర్చుకోవాలని ఏలాంటి ఆదేశాలను ప్రభుత్వం జారీ చేయలేదని అంటున్న అధికార పార్టీ మంత్రులు కేంద్రాల తాళాలు పగలగొడుతుంటే ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ హామీలను, సుప్రీం కోర్టు ఆదేశాలను సత్వరం అమలు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జి. నాగమల్లేశ్వరమ్మ, కనకదుర్గ, అనూష, తులసి, జి. లక్ష్మీ, పర్వీన్, విజయలక్ష్మి, రత్నకుమారి, రత్తమ్మ, నాంచారమ్మ, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించనున్న నవశకం సభ

### విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపు

**విశాలాంధ్ర - మార్టూరు :** నారా లోకేష్ యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిందని, ముగింపు సభ సరికొత్త రికార్డు సృష్టించనుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా పోలిపల్లిలో ఈనెల 20న జరిగే ముగింపు సభకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనపై సమర శంఖం పూరించి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు, యువతను చైతన్యం చేసేందుకు యువగళం పాదయాత్ర చేపట్టారన్నారు. జనవరి 27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర 226 రోజులు 3,132 కిలోమీటర్లు , 70 సభలు, 155 ముఖాముఖి భేటీలు 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చబండలు, 4,353 వినతిపత్రాలు స్వీకరించి ఐదు కోట్ల మంది ఆకాంక్షలకు ప్రతిబింబంగా లోకేష్ పాదయాత్ర నిలిచిందన్నారు.

**వైఫల్యాలను వివరిస్తూ... పరిష్కారం చెబుతూ**

యువగళం పాదయాత్ర బహిరంగ సభల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ జగన్ సర్కార్ లోపాలు వైఫల్యాలు ఎత్తిచూపుతూ ఎలా సరిదిద్దుతామో చెబుతూ ముందుకు సాగారన్నారు. ప్రతి సమస్యను ఎత్తిచుపడం మాత్రమే కాకుండా దానిని ఎలా పరిష్కరించాలో చెప్పడం అందరిని ఆకట్టుకుందన్నారు. ప్రతి సమస్యకు ప్రజలకు అభయమిస్తూ రేపటి భవిష్యత్తును ప్రజలకు విశదీకరించారన్నారు. ప్రభుత్వంలో బాధిత వర్గాలు ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ప్రైవేట్ విద్యాసంస్థల సిబ్బంది, యువకులు కాపులు, రైతులు, సర్పంచులు, కాంట్రాక్టర్లు అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లుకు ఒక బరోసా ఇచ్చారన్నారు. ముఖాముఖి సమావేశాలు నిర్వహించి ఆయా వర్గాల్లో ఒక భరోసా నింపారన్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు**

గాజువాక యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేషను ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, గొట్టిపాటి రవికుమార్, మాజీ శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి , ఎమ్మెల్యే ఏలూరి తనయుడు దివ్యేష్ కలిశారు ఈ సందర్భంగా యువనేత వెంట పాదయాత్రలో కలిసి అడుగులు వేశారు.

## సోన భూముల ఆక్రమణపై నాగార్జునరెడ్డి ఫిర్యాదు

**విశాలాంధ్ర - వేటపాలెం :** నేషనల్ హైవే నంబర్ 216 జాతీయ రహదారి వేటపాలెం జంక్షన్ వద్ద రోడ్ మార్జిన్, డ్రెయిన్ ఆక్రమించి మరియు సోన పూడ్చి వేసిన ఆమంచి శ్రీనివాసరావు (స్వాములు), తానాకాలనికి చెందిన కోడూరి ఆనంద రాజులకు వారికి సహకరించిన సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ యన్. నాగార్జునరెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగిన స్పందనలో జిల్లా రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశారు. తానాకాలనికి చెందిన కోడూరి ఆనందరాజు, కటారిపాలెంకు చెందిన కొందరు ప్రైవేటు వ్యక్తులు సుమారు 15 ట్రాక్టర్స్ తో పెదవాలు ప్రాంతంలో రైతుల భూములనుండి అక్రమంగా మట్టి తీసుకువచ్చి నేషనల్ హైవే నంబర్ 216 మీద, వేటపాలెం జంక్షన్ వద్ద రహదారి వెంబడి రోడ్ మార్జిన్, ప్రక్కనే ఉన్న డ్రెయిన్ ,సోన ను పూడ్చి వేసి ప్రభుత్వ భూమి ఆక్రమించినారని నాగార్జున రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు.తుఫాన్, వరదలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంబంవించినప్పుడు జబ్బార్ కాలనీ, తానా కాలనీల నుండి పల్లపు నీరు కుందేరు డ్రెయిన్ కు వెళ్ళవలసిన వరద నీరు ఈ సోన ద్వారా నేషనల్ హైవే నంబర్ 216 జాతీయ రహదారి దిగువ నుండి వెళ్ళవలసి ఉన్నది. జాతీయ రహదారి కి తూర్పున కోడూరి ఆనందరాజు, పడమర వైపున ఆమంచి శ్రీనివాసరావు ( స్వాములు )లు ఈ సోన భూములను ఆక్రమించి పూడ్చి వేశారని, ఈ సోన పూడ్చి వేయడం వలన భవిష్యత్ లో రోడ్డు ప్రమాదాలు, వరద ముంపుకు గురయ్యే అవకాశం వుందని నాగార్జున రెడ్డి డి.ఆర్.ఓ.కి తెలిపారు. ఈ విషయమై సమగ్రంగా దర్యాప్తు చేసి, ఆమంచి శ్రీనివాసరావు అలియాస్ స్వాములు, కోడూరి ఆనందరాజు కటారిపాలెంకు చెందిన అతని అనుచరులపై క్రిమినల్ చర్యలు వారికి సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు, సదరు అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించి, భవిష్యత్ లో ప్రజలకు ప్రాణ నష్టం జరుగకుండా తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రభుత్వ అధికారులను యన్.నాగార్జున రెడ్డి కోరారు.

## ముగ్గురు విద్యార్థులను రక్షించిన పోలీసులు

**విశాలాంధ్ర - బాపట్ల :** యాత్రికుల రక్షణ కొరకు సూర్యలంక సముద్ర తీరంలో పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందా ల్ తెలిపారు. సూర్యలంక సముద్ర తీరంలో ముగ్గురు విద్యార్థులు సముద్రంలో కొట్టుకు పోతుండగా ఆ ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, గజఈతగాళ్ళు వెంటనే స్పందించి వారి ప్రాణాలు కాపాడారు. గుంటూరు పట్టణంలోని ఒక కళాశాలలో సీఏ కోర్స్ అభ్యసిస్తున్న 10 మంది విద్యార్థులు సోమవారం ఉదయం సూర్యలంక సముద్రతీరంలో మునుగుతుండగా ఎమ్.ధనుష్, బి.శిరీష , ఎన్.సాకేత్‌లు ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా వచ్చిన అలల సుడిలో చిక్కుకొని సముద్రంలో మునిగిపోతుండడంతో తోటి విద్యార్థులు పెద్దగా అరుస్తుండగా అక్కడే విధులలో ఉన్న ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు వెంటనే స్పందించి హుటాహుటిన సముద్రంలోకి దూకి ముగ్గురు విద్యార్థుల ప్రాణాలను రక్షించి ఒడ్డుకు చేర్చి, ప్రథమ చికిత్స అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ ఏమ్. పోతురాజు, హెచ్.జి నరసింహమూర్తి, మెరైన్ హెచ్.జి వెంకటనారాయణ, గజఈతగాళ్ళు అజయ్, సురేష్, గోపి, రామకృష్ణలను జిల్లా ఎస్పీ అభినందించారు.

## క్షతగాత్రులను అండగా నిలిచిన గాదె మధు

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** కూటి కోసం కూలీకి వెళ్లి కష్టాలు తెచ్చుకున్న క్షతగాత్రులకుకి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వివరాలలోకి వెళితే భువనగిరి మండలం బొల్లేపల్లి సమీపంలో పిట్టలవానిపాలెం మండలానికి చెందిన 16 మంది రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలయ్యారు. సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం సరిగా లేక వారి బంధువులు బిక్కుబిక్కు మంటూ ఏమి చేయాలో తెలియని అయోమయ స్థితిలో ఉండగా గాదె మధుసూదన్ రెడ్డి వారికి అండగా నిలిచి క్షతగాత్రులను గుంటూరులోని ప్రైవేట్ వైద్య శాలలో చేర్పించారు.

## దళిత యువత నైపుణ్యాభివృద్ధి పొందాలి

**విశాలాంధ్ర - చీరాల :** ఉపాధితో కూడిన నైపుణ్యాన్ని యువత సాధించాలని, ప్రభు త్వ పథకాలపై యువత అవగాహన పెంపొందించుకో వాలని డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లాడి దేవకుమార్ అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలు సవాళ్లు అనే అంశంపై జిల్లా స్థాయి సదస్సును చీరాల ఎన్జీవో హెూంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దళిత యువత నిరుద్యోగులుగా ఎక్కువ శాతంలో మిగిలిపోతున్నారని నైపుణ్యంతో కూడిన చదువులు చదువుకపోవడం కారణమన్నారు.డిబిఆర్ సి రాష్ట్రంలో పేద, దళిత,గిరిజన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఈ క్రమంలో యువతకు టైలరింగ్,సేంద్రియ వ్యవసాయం తదితర విషయాల పైన విస్తృతంగా ట్రైనింగ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి కల్పనకు వివిధ రకాల పథకాలను అమలు చేస్తున్నామని దానిలో భాగంగా ఫిష్ ఆంధ్ర వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ప్రమోషన్ ఆఫీసర్ టి.ఉమాశంకర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సేవ, ఉత్పత్తి రంగాల్లో రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ ఎం హారిక మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, ఎలక్ట్రీషన్,డొమెస్టిక్ డేటా ఎంట్రీ శిక్షణ వివిధ కళాశాలలతో అనుసంధానంగా నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా చీరాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఈనెల 20వ తేదీ నుంచి బ్యాచ్ ని ప్రారంభించనున్నట్లు నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు 79814 43777 లేదా నేరుగా మహిళా డిగ్రీ కళాశాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు,ఏరియా కోఆర్డినేటర్లు వి భగవాన్ దాస్,పి వీరయ్య,ఎం. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సెమీ క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర - బాపట్ల :** క్రైస్తవ జర్నలిస్టు అసోషియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అంబెడ్కర్ భవన్‌లో సోమవారం వైభవంగా జరిగాయి. పలువురు జర్నలిస్టులు క్రైస్తవ గీతాలను ఆలపించారు. అధ్యక్షులు చెల్లి అశోక్‌బాబు ప్రత్యేక గీతాలు, శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవకులు మోపర్తి జాన్ క్రీస్తు సత్యాన్ని గుర్చి ప్రజలకు తెలిపేందుకే ఈ లోకంలోకి వచ్చారని ఎన్ని కష్టాలు పెట్టిన నిజం సత్యం మాత్రమే మాట్లాడరని బైబిల్ లేఖనం చెపుతుందన్నారు. జర్నలిస్టులు మీరు కూడా సమాజంలో వాస్తవాలను సత్యాలను ప్రజలకు తెలపే వృత్తిలో ఉండటం శుభపరిణామం అన్నారు. స్వార్థ ప్రయోజనాలతో కాకుండా సమాజంలో ఉన్నటువంటి వారికి మంచి చేయాలని కోరారు. క్రీస్తు ప్రేమ ప్రతి మానవునిపై ఉంటుందని క్రీస్తు ప్రేమను పొందేందుకు చెడుని విడిచి మంచి మార్గంలో పయనించాలన్నారు. ప్రజా జీవితంలో అనునిత్యం అందరితో ప్రేమగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గున్నం నాగార్జున, సువర్ణకుమార్, బొద్దుకూరి ధనరాజు, కత్తి రాజు, జంగం దాసు, కొండ్రు శ్రీకాంత్, జంగా జ్యోతి ప్రసాద్, బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ వంశీ, షాలెం, రాజేంద్ర

- 500 మందికి దుప్పట్ల వితరణ
- వేగేశనకు ఘన స్వాగతం

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** ముగ్గురు యువకులు ఉత్సాహంగా క్రిస్మస్ వేడుక సందర్భంగా 500 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేయటం గర్వించదగ్గ విషయమని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. పట్టణంలో హయ్యర్‌నగర్, చెంగల రాయుడుతోటకు చెందిన అడె వంశీ, ఐనంపూడి షాలెంరాజు, రాజేంద్రలు సోమవారం రాత్రి విలియంబూత్ జూనియర్ కళాశాలలో సెమిక్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి వేగేశనను భారీ బైకు ర్యాలీతో టపాసులు కాల్చూతూ సభ వేదిక వద్దకు తీసుకువచ్చారు. తొలుత జమ్ములపాలెం బ్రిడ్జి వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ క్రీస్తు తన జీవితాన్నే మానవున్ని రక్షించేందుకు త్యాగం చేశారన్నారు. ఎదుటి వారికి సాయం చేయాలనే బైబిల్ వాక్యాలకు అనుగుణంగా వంశీ , షాలెం, రాజేంద్రలు 500 మందికి దుప్పట్లు పంపిణీకి పునుకోవటం స్పూర్తిదాయమకమన్నారు. యువతలో సేవ చేయాలనే ఆలోచన రావటం శుభపరిణామమన్నారు. క్రీస్తు పుట్టుక మనందరీ జీవితాల్లో వెలుగులు నింపాలని వేగేశన ఆకాంక్షించారు. రానున్న రోజల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేసేలా ఏసుక్రీస్తు తోడుగా ఉండాలని ఆకాక్షించారు. అనంతరం 500 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కొండ్రు శ్రీకాంత్ ప్రత్యేక క్రైస్తవ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏసురత్నం, పార్టీ నాయకులు సలగల రాజశేఖర్‌బాబు, పల్లం సరోజిని, గొలపల శ్రీనువాసరావు,మందపాటి ఆంద్రేయ, తానికొండ దయాబాబు, ఝాన్సీ, రాణి,నజ్మా, సురేష్ తదితరులున్నారు.

# విశాలాంధ్ర బాపట్ల జిల్లా

## పేదలకు మెరుగైన వైద్యం : కలెక్టర్

**విశాలాంధ్ర - బాపట్ల :** వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని రూ. 25 లక్షల వరకు ప్రభుత్వం పెంచడం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించవచ్చని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున్ కలిసి జిల్లాలోని పేదలకు స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ సేవలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆరోగ్య శ్రీ సేవలపై ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ప్రజల కొరకు ప్రభుత్వం ముద్రించిన స్మార్ట్ కార్డులను గడపగడపకు వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.అయిదు లక్షలు ఉన్నవారికి కూడా వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు వర్తిస్తుందన్నారు. కార్డు ద్వారా ఉచిత వైద్యం పరిమితిని రూ. 25 లక్షల వరకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రజల సంక్షేమం కొరకు జనవరి నుంచి ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాలను ప్రారంభిస్తుందన్నారు. ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రవి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు అడిగితే అణచివేతలా.. ఇదేమి రాజ్యం

**విశాలాంధ్ర - రేపల్లె :** అంగన్వాడీలు చేస్తున్న శ్రమకు తగిన వేతనాలు పెంచాలని అడిగితే అణచివేతలకు పాల్పడటం ఏమిటని ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.రేఖఎలిజిబేత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల దీక్షలు సోమవారం ఏడవ రోజు కొనసాగాయి. ఈ మేరకు అంగన్వాడీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో హేల షారోన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేఖ ఎలిజబెత్ మాట్లాడుతూ ఒక ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆరోపించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారించక పోతే ఇంటిదోవ పట్టిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిషరించకుండా, జటిలం చేసేవిదంగా సెంటర్ల తాళాలు పగులు కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్,సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్.మజుందార్ లు మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి మహిళలు చేస్తున్నా పోరాటంలో సీఐటీయూ మీకు అని విధాలుగా అండదండలుగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంగన్వాడిలు వేతనం పెంచకపోతే సమ్మె విరమించేదిలేదు బెదిరింపులకు భయపడేదిలేదు అని హెచ్చరించారు,

## ప్రభుత్వం దిగొచ్చే వరకూ సమ్మె

**విశాలాంధ్ర - యద్దనపూడి :** గత ఆరు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు న్యాయమైన కోరికలను తీర్చాలని చేస్తున్న సమ్మెను విరమింప చేసేందుకు ప్రభుత్వం మొండివైఖరి వీడి వారి న్యాయమైన కోరికలు తీర్చకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామని సిఐటియూ నాయకులు బత్తుల హనుమంతరావు హెచ్చరించారు.గత ఆరు రోజుల నుండి అంగన్వాడీలు యద్దనపూడి తహసిల్దార్ కార్యాలయం వద్ద చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయబద్ధమైన కోర్కెలను కనీస వేతనం 26 వేల రూపాయలు ఐదు లక్షల గ్రాడ్యువిటీ అంతర్గత ప్రమోషన్లు అంగన్వాడీ సెంటర్లకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలనరు.ఉద్యోగుల ఉపాధ్యాయుల అంగన్వాడీల పట్ల చిన్నచూపు చూస్తుందని వారి డిమాండ్ల పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుందనరు.ప్రభుత్వం రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనరు.ఈ కార్యక్రమంలో జ్యోస్నా , స్వప్న కుమారి, రమాదేవి హేమలత, దేవరాణి మండల అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఎముకల బలానికి కాల్షియం అవసరం

**విశాలాంధ్ర - చీరాల :** ఎముకల బలానికి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని, ప్రతి ఒక్కరు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని డాక్టర్ కృష్ణ చైతన్య చౌదరి అన్నారు. సోమవారం శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఆవరణలో పల్స్ ఫార్మా వారి సహకారంతో 90 మందికి ఎముకల సాంద్రత పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచిత వైద్య సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ పర్మినెంట్ డాక్టర్ల బృందంతో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నవీన్ కుమార్,ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ చైతన్య చౌదరి, జనరల్ సర్జన్ డాక్టర్ శ్యాం బాబు,ఈయన్ టి,నెఫ్రాలజీ యూరాలజీ వైద్య సేవలను కామాక్షి కేర్ హాస్పిటల్ అందిస్తుందన్నారు. అన్ని రకాల ఎముకల ఆపరేషన్లకు డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని చీరాల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా బిఎండి పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీల సాధనకై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** ఆంధ్రప్రదేశ్ విభజన హామీలైన ప్రత్యేక హోదా ఏపీ పునర్నిర్మాణ చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన హామీలు అమలు గురించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి అఖిలపక్షం ఏర్పాటు చేయలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమములో డీఆర్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు మొర్ల చిన్న వెంకటేశ్వరరావు, దర్శి భాస్కరరావు, శరత్ కుమార్, కొమ్మనబోయిన వెంకట ఫణి కుమార్, నూర్ భాషా నాగూర్, తదితరులు పాల్గొన్నారు.